ఎల్‌బీనగర్‌లో దోమల నివారణ మందును పిచికారీ చేయిస్తున్న డీఎంహెచ్‌వో

# డెంగ్యూ నివారణ చర్యలు చేపట్టాలి

- డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ
- ఎల్‌బీ నగర్‌లో క్షేత్రస్థాయి పర్యటన

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 25: ప్రతి ఒక్కరూ డెంగ్యూ నివారణ చర్యలు చేపట్టాలని డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ సూచించారు. వరంగల్ ఎల్‌బీనగర్‌లో డెంగ్యూ వ్యాధిగ్రస్తుడి ఇంటి పరిసర ప్రాంతాల్లో బుధవారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి, బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం కీటక జనిత వ్యాధులు నమోదవుతున్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఇంటింటా జ్వర సర్వే చేపట్టాలని ఆదేశించారు. మున్సిపల్ సిబ్బంది సహకారంతో చేపడుతున్న యాంటీ లార్వా ఆపరేషన్, పైరిత్రం స్ప్రే పనులను పరిశీలించి, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేయాలని సూచించారు. అలాగే, ప్రజలు స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో బయాలజిస్టు మాధవరెడ్డి, మాడిశెట్టి శ్రీనివాస్, విజయేంద్రకుమార్, సదానందం, మసూద్ అలీ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను చూపుతున్న పోలీసులు

Notice to show cause
(General Form) JUDGE AT NIRMAL
IN THE COURT OF THE SENIOR CIVIL
I.A. NO.70 OF 2022
IN
O.S. NO. 40 OF 2013
Between:
Koripelly Machender Reddy
.... Petitioner/ Petitioner
And
Maggidi Harish & others
... Respondents/Defendants
To,
Gande Suresh S/o. Gande Mattaiah, Aged about 57 years, Occ: Business R/o. Near Shivaalayam Vg.Madikonda Dist. Warangal.
WHEREAS the above named Petitioner filed Petition to set aside the decree Passed in O.S.No.40/2013 and to implead the petitioner in the above case. You are hereby wanted to appear in this court in person or by pleader duly instructed on the 17th day of October 2024 at 10.30 AM to show cause of against the application, failing which the said application will be heard and determined exparty.
By the oder of the court dt. 12.08.2024
Sd/- JANARDHAN REDDY
B.COM.LLB.,Advocate, Nirmal.

## పోలీసుల కార్డన్ సెర్చ్

గిర్మాజీపేట, సెప్టెంబర్ 25: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ నందిరాంనాయక్ హెచ్చరించారు. బుధవారం రాత్రి ఆయన ఇంతెజార్‌గంజ్, మట్టెవాడ పోలీస్‌స్టేషన్ల సీఐలు మచ్చ శివకుమార్, తుమ్మ గోపి, 50 మంది సిబ్బందితో కలిసి రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్, లక్ష్మీపురం ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రూ. 900 విలువైన గుట్కా ప్యాకెట్లు, రమేశ్ కిరాణా షాపులో రూ. 10 వేల విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎస్సైలు వెంకన్న, రాజు, సిబ్బంది, 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

CHANGE OF NAME
★ I, GANDRA UMARANI W/o Narayana Rao Pamera, R/o H.No. 7-32, Bollonipalli, Post: Gatlanarsingapur, Mdl Bheemadevarapally, Dist.: Hanamkonda - 505497. Declare that I Changed my name from GANDRA UMARANI to PAMERA UMARANI
NTW-000

CHANGE OF NAME
★ I, THOTA SHIVA KUMAR (New Name), previously called THOTA SHIVA (Old Name), and R/o H.No. 33-5-65/116, Adarsha Colony, Laxmpur, Thimmapur Haveli, Khila Warangal Mdl, Warangal Dist.-506005. T.S., India and solemnly declare.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME
★I, MOHAMMED YAQUB, S/o. ABDUL HAMEED, R/o. H.No.14-6-142, Nizampura, Warangal - 506002, Telangana, India have changed my name to MOHAMMED YAKUB PASHA and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, SHAHNAAZ SULTANA W/o MOHAMMED YAKUB PASHA, R/o. H.No.14-6-142, Nizampura, Warangal, Warangal - 506002, T.G, India have changed my name to SHAHNAZ SULTANA and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, KOUSAR, W/o. MOHAMMED MUSTAFA ALI, R/o. H.No.11-24-222, Deshaipet Road, Pochamma Maidan, Warangal - 506002, T.G., India have changed my name to KOUSAR MOHAMMED and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, MUSTAFA ALI, S/o. SHAIK MADAR, R/o. H.No. 11-24-222, Deshaipet Road, Pochamma Maidan, Warangal 506002, Telangana, India have changed my name to MOHAMMED MUSTAFA ALI and solemnly declare.
NTW-000

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఖిలావరంగల్ : కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ సత్య శారద, పర్వతగిరి : ప్లాస్టిక్ వ్యర్థాలను పరిశీలిస్తున్న కలెక్టర్

# 'మత్తు' నియంత్రణకు కఠిన చర్యలు

- జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలి
- టోల్‌ఫ్రీ నెంబర్ 8712661111 సమాచారం ఇవ్వాలి
- సమీక్షలో కలెక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, సెప్టెంబర్ 25: గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్‌తో కలిసి ఆమె సమీక్షించారు. జిల్లా సరిహద్దులోని ఫారెస్టు భూముల్లో నిఘా పెట్టాలన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న ఇంటర్, డిగ్రీ కళాశాలల్లోని విద్యార్థుల ప్రవర్తనా తీరు అనుమానాస్పదంగా ఉన్నా లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినట్లు పౌరుల దృష్టికి వచ్చినా వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 8712661111కి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అలాగే, మత్త పదార్థాల విక్రయాలు లేదా సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. గంజాయి, నిషేధిత గుట్కాలు, అంబర్లు విక్రయించే కిరాణ షాపులు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్లలో పటిష్ట నిఘా పెట్టి తరచూ పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సమీక్షలో మట్టెవాడ సీఐ గోపి, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మంజుల పాల్గొన్నారు.

### వృద్ధులను ఆదరించాలి

వృద్ధులను ప్రేమగా ఆదరించాలని కలెక్టర్ సత్య శారద కోరారు. కలెక్టరేట్‌లో వయోవృద్ధుల దినోత్సవానికి సంబంధించిన పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. వృద్ధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రపంచ వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా గురువారం సాంస్కృతిక కార్యక్రమాలు, 27న జిల్లా అధికారులకు సీనియర్ సిటిజన్ యాక్ట్‌పై అవగాహన, 28న జిల్లాలోని మాజీ సర్పంచ్‌లకు వయోవృద్ధుల చట్టంపై అవగాహన, 29న వయోవృద్ధులకు టోల్‌ఫ్రీ నంబర్ 14567పై అవగాహన, 30న అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ, సీపీడీవో విద్య తదితరులు పాల్గొన్నారు.

### కల్లెడను సందర్శించిన కలెక్టర్

పర్వతగిరి: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కల్లెడ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. గ్రామంలో పరిసరాలను పరిశీలించారు. తడి, పొడి చెత్త సేకరణ విధానాన్ని మ్యాప్ ద్వారా తెలుసుకున్నారు. గ్రామంలో ప్లాస్టిక్ నివారణ కోసం ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును పరిశీలించారు. గ్రామాన్ని ఆదర్శంగా మార్చేందుకు చేపట్టిన సంతకాల సేకరణలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులకు పరిశుభ్రతపై సూచనలు చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఇన్‌చార్జి డీపీవో రాంరెడ్డి, డీఆర్డీవో కౌసల్యాదేవి, మండల ప్రత్యేకాధికారి నీరజ, ఎంపీడీవో మాలోత్ శంకర్, తహసీల్దార్ వెంకటస్వామి, కార్యదర్శి మాధవుడు, ఐకేపీ ఏపీఎం తోటకూరి కృష్ణమూర్తి పాల్గొన్నారు. తర్వాత ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాలో వాటర్‌మెన్ల పాత్ర కీలకమన్నారు. వాటర్‌మెన్లకు అన్ని విషయాలపై అవగాహన ఉండాలన్నారు. ఈ సందర్భంగా నాలుగు రోజుల శిక్షణలో భాగంగా యంత్రాలు, మోటర్ల వినియోగంపై అవగాహన కల్పిస్తారన్నారు. జిల్లా ఆర్‌డబ్ల్యూ ఎస్ అధికారి సురేశ్, ఎంపీడీవో శంకర్, తహసీల్దార్ వెంకటస్వామి పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబాలతో మాట్లాడుతున్న అధికారులు

## బాలలతో పనులు చేయిస్తే కఠిన చర్యలు

రాయపర్తి, సెప్టెంబర్ 25: బాలలతో పనులు చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా సమగ్ర బాలల హక్కుల పరిరక్షణాధికారి బండారి రాజు, లీగల్ ఆఫీసర్ రాచమల్ల సురేశ్‌కుమార్ హెచ్చరించారు. మండలకేంద్రం శివారులోని శ్రీసత్యనారాయణస్వామి హేచరీస్‌ను జిల్లా సమగ్ర బాలల హక్కుల పరిరక్షణ అధికారుల బృందం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసింది. హెచరీస్‌లో ఛత్తీస్‌గఢ్, బీహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వందలాది మంది కార్మికులు పనులు చేస్తున్నట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. ఆ కుటుంబాలకు చెందిన సుమారు 30 మంది ఆరేళ్లలోపు చిన్నారులు చదువుకు దూరమవుతూ చెట్ల కింద ఆడుకుంటున్నట్లు గుర్తించారు. వెంటనే హెచరీస్ మేనేజర్ సంతోష్ మెహంతాతోపాటు కార్మికుల కుటుంబాలతో మాట్లాడారు. పిల్లలతోపాటు తల్లిదండ్రులు గురువారం ఉదయం వరంగల్‌లోని జిల్లా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కె.వసుధ ఎదుట హాజరు కావాలని సూచించారు.

## మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య

వెంకట్‌రెడ్డి(ఫైల్)

నెక్కొండ, సెప్టెంబర్ 25: మద్యానికి బానిసై ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన నెక్కొండలో జరిగింది. ఎస్సై కథనం ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన చల్లా వెంకట్‌రెడ్డి(48) మద్యానికి బానిసయ్యాడు. నాలుగేళ్ల క్రితం రెండెకరాల భూమి అమ్మి కుమార్తె వివాహం చేశాడు. మంగళవారం ఉదయం మద్యం తాగి ఇంటికి రావడంతో భార్య లలిత మందలించింది. మనస్తాపం చెందిన అతడు వ్యవసాయ బావి వద్దకు వెళ్లి మధ్యాహ్నం గడ్డిమందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అతడిని నర్సంపేటలోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### అనంతరం గ్రామంలో చికిత్స పొందుతూ..

పర్వతగిరి: చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన అనంతారంలో జరిగింది. గ్రామానికి చెందిన బేతి మహేందర్(45) కూతురి పెళ్లికి, పంటల పెట్టుబడి కోసం రూ. 13 లక్షల అప్పు చేశాడు. తన మూడెకరాల భూమిలో పంట సరిగా పండకపోవడంతో చేసిన అప్పులు తీరడం లేదు. మనస్తాపం చెందిన అతడు ఈ నెల 18న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు హనుమకొండలోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై బీ ప్రవీణ్ తెలిపారు. మృతుడి భార్య శారద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### ఖిలావరంగల్‌లో స్వరం పడి యువకుడి..

ఖిలావరంగల్: స్వరం పడి యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం ఖిలావరంగల్ రోడ్డులో జరిగింది. మిల్స్‌కాలనీ పోలీసుల కథనం ప్రకారం.. ఖిలావరంగల్ రోడ్డుకు చెందిన శీలం రాహుల్(27) మంచినీళ్లు తాగుతున్న సమయంలో పొలమరి (స్వరం పడి) దగ్గుతూ కిందపడిపోయాడు. అతడి తల్లి మమత వెంటనే చుట్టు పక్కలవారిని పిలిపించి సీపీఆర్ చేయించి అంబులెన్స్ ద్వారా ఎంజీఎం దవాఖానకు తరలించారు. పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి తండ్రి శీలం బాబురావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కాంగ్రెస్ నుంచి ఇద్దరు సస్పెన్షన్

నర్సంపేటరూరల్, సెప్టెంబర్ 25: గురిజాలలో కాంగ్రెస్ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇద్దరు నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు మండల అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్‌నాయక్ బుధవారం తెలిపారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గుర్రం అచ్చయ్య, మాజీ ఎంపీటీసీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దక్క శ్రీనును పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. వీరికి కాంగ్రెస్‌తో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

## మెడికల్ కళాశాలకు పార్థివదేహం అప్పగింత

నర్సంపేటరూరల్/చెన్నారావుపేట, సెప్టెంబర్ 25: నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలకు పార్థివదేహాన్ని అప్పగించారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లికి చెందిన కొన్‌రెడ్డి అయిల్‌రెడ్డి(82) బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. అతడి కుటుంబ సభ్యులు అయిల్‌రెడ్డి పార్థివదేహాన్ని మెడికల్ కళాశాలకు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. అయిల్‌రెడ్డి కుటుంబ సభ్యులకు కలెక్టర్ సత్యశారద, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## రేపు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

ఖిలావరంగల్, సెప్టెంబర్ 25: స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం నిర్వహించనున్నట్లు కలెక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తవాడలోని లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి ఈ నెల 27న ఉదయం 10 గంటలకు పూలమాల అలంకరణ ఉంటుందని, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

## ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి

ఆర్డీవో కృష్ణవేణికి వినతిపత్రం ఇస్తున్న ఉద్యమకారులు

నర్సంపేట రూరల్, సెప్టెంబర్ 25: ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక నర్సంపేట వ్యవస్థాపక అధ్యక్షుడు పంజాల వెంకట్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మద్దికాయల రాంబాబు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఆ తర్వాత ర్యాలీగా వెళ్లి నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ రాజేశ్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. 250 చదరపు గజాల స్థలం, డబుల్ బెడ్‌రూం, స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి పింఛన్, ఉచిత రైలు, బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భూపతి లక్ష్మీనారాయణ, తౌటు రమేశ్, సంగెం మహేందర్, జన్ను శ్రీను, జెరిపోతుల ప్రభాకర్, కల్యాణరాముడు, నర్సయ్య, తిరుపతిరెడ్డి, సురేశ్, రమాదేవి, సాంబయ్య, రవి, రాజు, రఘు, వీరన్న పాల్గొన్నారు.

## 'మహిళలపై హింస లేని సమాజం నిర్మించాలి'

సమావేశంలో మాట్లాడుతున్న కూసం రాజమౌళి

గీసుగొండ, సెప్టెంబర్ 25: మహిళలపై హింస లేని సమాజాన్ని నిర్మించాలని శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి పిలుపునిచ్చారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం గంగదేవిపల్లిలో సంగెం మండలంలోని మహిళా సహాయత కమిటీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందున్నా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మహిళా సమస్యల పరిష్కారానికి అనేక చట్టాలు తయారు చేసినా గ్రామస్థాయిలో అమలు కావడం లేదన్నారు. ప్రతి మండలంలో సర్వోదయ ఆధ్వర్యంలో 9 మందితో కమిటీని ఏర్పాటు చేసి, మహిళల సమస్యలను పరిష్కరించేలా ప్రణాళిక చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్వోదయ ప్రాజెక్టు మేనేజర్ కవిరాజు, ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఇందిర, సర్వోదయ టీం సభ్యులు అక్తర్, వనిత పాల్గొన్నారు.

## 'ప్రైవేటు ఆస్పత్రుల్లో దోపిడీని అరికట్టాలి'

మాట్లాడుతున్న హన్మకొండ శ్రీధర్

నర్సంపేటరూరల్, సెప్టెంబర్ 25: నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు ఆస్పత్రులను సీజ్ చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ కోరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రైవేటు ఆస్పత్రులకు తొత్తులుగా మారారని ఆరోపించారు. వైద్యం పేరుతో పట్టణంలో కొన్ని ప్రైవేటు ఆస్పత్రులు చేస్తున్న దోపిడీని అరికట్టాలని కోరారు. ధనార్జనే ధ్యేయంగా పని చేస్తున్నాయని విమర్శించారు. అవసరం లేకున్నా వైద్యులు ఇష్టానుసారంగా టెస్టు పరీక్షలు, స్కానింగ్, అడ్మిట్ పేర్లతో అధిక ఫీజు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సమావేశంలో నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కళకోట అనిల్, జగన్నాథం కార్తీక్, తోటకూరి రాజేశ్, నరేశ్, మల్లయ్య, నర్సింహరాములు పాల్గొన్నారు.

## నేడు ఈజీఎస్ శిక్షణ శిబిరం

సంగెం, సెప్టెంబర్ 25: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై గురువారం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రవీందర్ తెలిపారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈజీఎస్ ప్లానింగ్ ప్రాసెస్ 2025-26పై కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. సమావేశానికి ఫీల్డ్‌అసిస్టెంట్లు, కార్యదర్శులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

### బతుకమ్మ పాట చిత్రీకరణకు విరాళం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 25: బతుకమ్మ వీడియో సాంగ్ చిత్రీకరణకు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు రూ. 10 వేల విరాళం అందజేశారు. కోనాపురం ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి చిలపాక వినయ్‌కుమార్ బతుకమ్మ పాట రాసి వీడియో చిత్రీకణ చేయాలనుకున్నాడు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఉపాధ్యాయులను సంప్రదించాడు. తమవంతు సాయంగా వారు బుధవారం రూ. 10 వేలు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, బాలాజీరావు, సునీత, శశిధర్, సంతోష్‌రావు, మాధవి, సుందర్, రమాదేవి పాల్గొన్నారు.

### 'ఆరోగ్యంగా ఉండాలి'

నర్సంపేటరూరల్, సెప్టెంబర్ 25: ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ అన్నారు. పోషణమాసం సందర్భంగా పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కౌమార దశలో ఉన్న బాలబాలికలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో మధురిమ, ఏసీడీపీవో శ్రీదేవి, డాక్టర్ అరుణ్‌చంద్ర, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, హెల్త్ సూపర్‌వైజర్ రాంచంద్రయ్య, జండర్ స్పెషలిస్టు హర్షిత, అరుణజ్యోతి, రజిత, కౌన్సిలర్ అంజలి, ఝాన్సీరాణి, పావణి, శోభారాణి పాల్గొన్నారు.

### ప్రాధాన్యం ఉన్న పనులను గుర్తించాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 25: ఈజీఎస్ పథకంలో గ్రామాల్లో ప్రాధాన్యం ఉన్న పనులను గుర్తించాలని మండల ప్రతేక్య అధికారి సంగీత లక్ష్మి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ ప్లానింగ్, ప్రాసెస్‌పై బుధవారం రివ్యూ మీటింగ్ జరిగింది. ఎంపీడీవో అరుంధతి, ఏవో మాధవి, ఎంపీవో శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలుతున్న నేతలు

## కేటీఆర్ సమీక్షకు తరలిన నాయకులు

మట్టెవాడ, సెప్టెంబర్ 25: బీఆర్ఎస్‌ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు హనుమకొండ నియోజకవర్గం నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌కు భారీగా తరలివెళ్లారు. పార్టీ 29వ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ స్థానిక నాయకులతో కలిసి వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా సుదాంత్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు పూర్వవైభం తీసుకొచ్చేందుకు కేటీఆర్ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌కు తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ నేతలు మామునురి రాజు, మైదం కరుణాకర్, మంద చంటి, గొర్రె కుమార్, ముత్యాల మహేందర్, గొర్రె అరుణ్, కొడకండ్ల సరిత, కూనమల్ల మంజుల, ఎండీ జావిద్, మార్త కిరణ్, మాదాసు ఎలీషా, రిపిక కార్తీక్, శ్రీకాంత్ ఉన్నారు.

యాదగిరి అంతిమయాత్రలో పాల్గొన్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

## యాదగిరి మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

నల్లబెల్లి, సెప్టెంబర్ 25: యాదగిరి మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ చల్లా యాదగిరి మృతి చెందగా, బుధవారం అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంతిమయాత్రలో పెద్ది పాల్గొని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు, గ్రామ అధ్యక్షుడు భగీరథ, గందె శ్రీనివాస్‌గుప్తా, హింగ్గి శివాజీ, వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నరేందర్‌ను పరామర్శిస్తున్న నాయకులు

## నన్నపునేనికి జర్నలిస్టుల పరామర్శ

గిర్మాజీపేట, సెప్టెంబర్ 25: తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను టీయూడబ్ల్యూజే హెచ్-143 యూనియన్ నాయకులు బీఆర్ లెనిన్, అనిల్‌గౌడ్, తడక రాజు, నారాయణ, దొంతు నవీన్, పొగాకు అశోక్, మచ్చ అరుణ్, సుభాష్, నరేందర్ పరామర్శించారు. బుధవారం శివనగర్‌లోని ఆయన ఇంటికి వెళ్లి నరేందర్ అన్న రవీందర్ మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బజ్జూరి వాసు, పోలెపాక విజయ్, ఇట్యాల రాజు, సునీల్, కొ